


2లో..

## వేములవాడ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఆది'ని సత్కరించిన ముదిరాజులు

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం, మార్చి 23 2024 పేజీలు : 7




## 28న శివ కళ్యాణ

# మహోత్సవం

### 5 రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు

### ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నం

### ప్రత్యేక పూజలు నిర్వహించనున్న అర్చకులు

వేములవాడ, మార్చి 22, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో ఈ నెల 28న స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అధికారులు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లపై సన్నద్ధం అయ్యారు. ఈనెల 27వ తేదీ నుంచి బ్రహోత్సవాల పేరుతో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు చేసేందుకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 28న స్వామివారి కల్యాణం నిర్వహించనున్నారు.

**రాజన్న ఆలయంలో శివ కళ్యాణం ప్రత్యేకత**

వేములవాడ రాజన్న ఆలయంలో మహా శివరాత్రి తదుపరి కళ్యాణం నిర్వహించడం ప్రత్యేకత. మహాశివరాత్రి రోజునే శివుడి కల్యాణం నిర్వహించడం అన్ని శైవాలయాల్లో ఉన్నప్పటికీ వేములవాడ రాజన్న ఆలయంలో మాత్రం శివరాత్రి తర్వాత శివకళ్యాణం చేయడానికి పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. సృష్టికి మూలం శివుడు, ఆయన తపస్సులోనే ఉంటే సృష్టి జరుగదని భావించిన దేవతలు మన్మధుడి బాణంతో కోరికలు కల్పించాలనే ఆలోచనతో మన్మదుడు బాణం సందిస్తాడు. తపోభంగంతో శివుడి ఆగ్రహానికి మన్మదుడు భస్వమవుతాడు. మన్మదుడి మిగతా 2లో..

---



## నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి

- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్
- గతం కంటే పోలింగ్ శాతం పెరిగేలా చర్యలు
- ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సదుపాయాల కల్పన
- నగదు, మద్యం, అభరణాల జప్తు ప్రక్రియ
- ఎన్నికల సందర్భంగా అనుమతులను నిష్పక్షపాతంగా అందించాలి
- అనుమానాస్పద లావాదేవీలపై ప్రత్యేక ఫోకస్
- అక్రమ నగదు పంపిణీ నివారణకు కట్టుదిట్టమైన చర్యలు
- ఏ.ఆర్.ఓ లతో సమీక్షించిన పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి -22: నిబంధనల ప్రకారం పక్కాగా పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించాలని, దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్, జగిత్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్, మంచిర్యాల స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాహుల్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ లతో కలిసి లోక్ సభ మిగతా 2లో..

## పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన

### ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దండి



- అన్ని రకాలుగా శిక్షణ ఇప్పించండి
- డిఫరెంట్ జాబ్స్ పై అవగాహన కల్పించండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి


కరీంనగర్, మార్చి 22, (ప్రజాజ్యోతి): ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థల్లో జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు వారధి సొసైటీ ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ మిగతా 2లో..

## లోక్ సభ ఎన్నికల్లో త్రిముఖ పోటీ

### గెలుపే లక్ష్యంగా రేసుగుర్రాలను బరిలోకి దించిన పార్టీలు

### కొప్పుల ఈశ్వర్, గోమాస శ్రీనివాస్, గడ్డం వంశీ లలో గెలుపు ఎవరిది.?







మంథని,మార్చి 22 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా గోమాస శ్రీనివాస్,బిఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణ పేర్లు ఖరారు అయ్యాయి. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి ల అభ్యర్థులు ఖరారు అయినట్లయింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి స్థానాన్ని కైవసం చేసుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు తహతహ లాడుతున్నాయి.ఇప్పటికే బిఆర్ఎస్ తమ అభ్యర్థిగా మాల సామాజిక మిగతా 2లో..

# 28న శివ కళ్యాణ మహోత్సవం

మొదటిపేజీ తరువాయి..
భార్య రతిదేవి వేదనతో శివుడిని పూజించగా రతిదేవికి, శివుడికి మాత్రమే భౌతికంగా మన్మధుడు కనిపించే వరం అందిస్తాడు.మన్మధభాణం కోర్కెలతో పార్వతిని పెళ్లిచేసుకుంటాడని సృష్టి మొదలవుతుందని శివపురాణంలో పేర్కొన్నారు. ఆలయంలో పూజా నియమాలను వైదిక స్మార్త ఆగమాన్ని అనుసరించి నిర్వహిస్తారు. మహాశివరాత్రి, కామదహనం అనంతరం శివకళ్యాణం నిర్వహించడం అనాదిగా వస్తుంది. రాజన్న ఆలయంలో స్వామివారి కల్యాణం జరుగుతుంటే పలువురు జోగినులు, శివపార్వతులు, రాజన్నను వివాహమాడినట్లుగా ఊహించుకుంటూ పెళ్లిచేసుకోవడం కూడా వేములవాడలో కనిపిస్తుంది.

**స్వామివారికి నిర్వహించే ప్రత్యేక పూజలు**

లో ఈనెల 27 నుంచి 31 వ తేది వరకు శ్రీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 27వ తేదిన యాగశాల ప్రవేశం, వాస్తుహోమం, కలసస్థాపన, అగ్నిప్రతిష్ట, బేరీపూజ, దేవతాహ్వానము తదితర పూజలతో బ్రహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. 28వ తేదిన ఆది దంపతులైన పార్వతీ రాజరాజేశ్వర స్వామివార్ల కళ్యాణం ఆలయం ప్రాంగణంలోని శ్రీ స్వామివారి కల్యాణమండపంలో అభిజిత్ లగ్న సుముహూర్తాన కళ్యాణం నిర్వహిస్తారు. సాయంత్రం ప్రధాన హోమం, సప్తపది, లాజాహోమములు, బలిహరణము, పెద్దసేవ ఊరేగింపులు నిర్వహించనున్నారు. 3వ రోజు తేదిన తీర్థరాజపూజ, ఆవాహిత మంటప దేవతార్చన, హోమం, దేవతార్చనలు పెద్దసేవలు నిర్వహిస్తారు. 4వ రోజు 30న ఉదయం ఏకాదశరుద్ర కలశ ప్రతిష్ట, రుద్రహవనము, సాయంత్రం రథ ప్రతిష్ట, రథబలి, రథోత్సవములో భాగంగా పట్టణంలో స్వామివార్ల ఊరేగింపు ఉంటుంది. రాత్రి స్వామివారి కల్యాణ మంటపంలో శృంగార వసంతోత్సవము, హారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 31వ తేదీన యాగశాలలో పూర్ణాహుతి, ధర్మగుండంలో త్రిశూలయాత్ర, సాయంత్రం ఏకాదశరుద్రావరణాలు, రాత్రి స్వామివారికి ఏకాంతసేవతో స్వామివారి కల్యాణోత్సవాలు ముగియనున్నాయి. కల్యాణం సందర్భంగా ఆర్జితసేవలు రద్దు పరుచనున్నారు. స్వామివారికి ప్రతిరోజు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు నిర్వహించనున్నారు. శివపురాణ ప్రవచన కార్యక్రమాలు జరుపనున్నారు. వేడుకల కోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంలో యాగశాల నిర్మాణం చేపట్టనున్నారు.

## వేములవాడ అభివృద్ధే

# లక్ష్యంగా పనిచేస్తా

వేములవాడ, మార్చి 22, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ విధి ముదిరాజ్ సంఘ సభ్యులు శుక్రవారం చెక్కపల్లి రోడ్డులో గల పెద్దమ్మతల్లిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయం ఆవరణలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా అందుకు సహకరించిన ప్రభుత్వ విప్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తనను ఆహ్వానించి, ఆత్మీయంగా సన్మానం చేసిన బద్ది పోచమ్మ వీధి ముదిరాజ్ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నా గెలుపులో భాగస్వామ్యం అయినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులకు చేసిందిఏమీ లేదన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేద ప్రజలకు మరింత మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఒక చారిత్రాత్మక నిర్ణయంగా కులగణన చేపట్టడంతో పాటు 16 కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి దక్కిందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

# పరిశ్రమల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన

మొదటిపేజీ తరువాయి..
హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వారధి సొసైటీ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో నిరుద్యోగ యువతకు కల్పించిన ఉద్యోగ అవకాశాలు, దీంతోపాటు ప్రభుత్వ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు పలు అంశాలపై కలెక్టర్ చర్చించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. వారధి సొసైటీ కార్యక్రమాలను మెంబర్ సెక్రటరీ ఆంజనేయులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో అనేక పరిశ్రమలు, విద్యా సంస్థలతో పాటు ఐటి టవర్ ఉందని తెలిపారు. ఇందుకు పరిశ్రమల జీఎం, వారధి సొసైటీ కలిసి నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించే అంశంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలే కాకుండా ప్రైవేటు ఉద్యోగాలపై యువత దృష్టి సారించాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల



పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని పేర్కొన్నారు. ఇందుకు వారికి సమగ్రంగా శిక్షణ అందించాలని, ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు అనుగుణంగా మరోచోట లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మౌలిక వసతులు ఉన్న ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలపై యువత దృష్టిసారించాలని తెలిపారు. అలాగే మూడు నెలల పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో డిఫరెంట్ ఉద్యోగాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు పకడ్బందీగా కల్పిస్తూ, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాల నియామకం కోసం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ చైర్మన్గా, కన్వీనర్ గా జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సారథ్యంలో ఐదుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారధి సొసైటీ మెంబర్ సెక్రటరీ జి ఆంజనేయులు, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డీఈఓ జనార్ధన్ రావు, డిఐసి జిఎం నవీన్ కుమార్, మెప్మా పీడీ రవీందర్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఎస్సీ డెవలప్మెంట్ డిడి నతానియల్, బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్ కిరణ్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దేవేందర్ రావు, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# లోక్ సభ ఎన్నికల్లో త్రిముఖ పోటీ

మొదటిపేజీ తరువాయి..
వర్గానికి చెందిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ప్రకటించగా ప్రస్తుతం కాంగ్రెస్ తమ అభ్యర్థిగా మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం వంశీ కృష్ణను, బిజెపి నేతకాని వర్గానికి చెందిన గొమాస శ్రీనివాస్ ను ప్రకటించింది. ఇందులో కాంగ్రెస్, బిజెపి జాతీయ పార్టీలు కాగా టిఆర్ఎస్ జాతీయ పార్టీగా ప్రకటించుకుంది. పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి త్రిముఖ పోటీ జరగనుండగా ప్రధాన పోటీ కాంగ్రెస్ బిజెపి మధ్య నువ్వా నేనా అనే చందంగా మారనుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిణామాల వల్ల టిఆర్ఎస్ పోటీ నామ మాత్రమేనని అంటున్నారు.

**ఎస్సీ నియోజకవర్గం లోని అసెంబ్లీ స్థానాలు**

తెలంగాణలోని 17 లోక్ సభ నియోజకవర్గాలలో పెద్దపల్లి ఒకటి లోక్ సభ నియోజకవర్గంలో ఏడు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి నూతనంగా చేసిన పునర్విభజన ప్రకారం ఇది ఎస్సీలకు రిజర్వు చేయబడింది.

పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో చెన్నూరు, బెల్లంపల్లి,ధర్మపురి నియోజకవర్గాలు ఎస్సీలకు రిజర్వ్ చేయబడ్డాయి. మంచిర్యాల, రామగుండం, మంథని, పెద్దపల్లి శాసనసభ నియోజకవర్గాలు జనరల్ కు కేటాయించబడ్డవి.

**నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య**

పెద్ద పెల్లి పార్లమెంటు నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 15,89,030 కాగా పురుషులు 7,84,399 మహిళలు 8,04,530 థర్డ్ జెండర్ 101 గా ఉన్నారు.1962 లో పార్లమెంటు నియోజక వర్గంగా ఏర్పాటయింది.

**కాంగ్రెస్ అభ్యర్థి వైపే ఓటర్ల మొగ్గు**

తెలంగాణ రాష్ట్రంలో మారిన రాజకీయ పరిణామాలు, అధికార మార్పిడి వల్ల పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో రాజకీయాలు రసవత్తరంగా మారాయి. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ఏడు నియోజకవర్గాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలుపొందడం వల్ల ఎంపీ అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడకే నని పరిశీలకులు అంటున్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ కొరకు పసునూరి శ్రీనివాస్, మాజీ ఎంపీ చెలిమెల సుగుణ కుమారి పేర్లు వినిపించినా చివరికి స్వర్గీయ మాజీ ఎంపి గడ్డం వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశి కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలాగైనా డబ్బులు డిజిట్ ఎంపీలు గెలవాలని కంకణం కట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ఆ దిశగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నది. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు కూడా ఎట్టి పరిస్థితిలోనూ గెలిచి తీరాలని ప్రయత్నాలు చేస్తున్నాయి. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లు ఎవరిని ఆశీర్వదించి ఎంపీ పదవీ కట్టబెడతారో వేచి చూడాలి

## మతిస్థిమితం లేక బావిలో పడి వివాహిత మృతి



జమ్మికుంట, మార్చి22(ప్రజా జ్యోతి): గత కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేక వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి చెందిన ఘటన ఇల్లందకుంట మండలంలోని సీతంపేట లో చోటు చేసుకుంది..ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన జోరుక రమ భర్త రవి అనే 40 సంవత్సరాల వివాహిత గత కొన్ని నెలలుగా మతిస్థిమితం సరిగా లేదని,గురువారం రోజు తన మరిది కూతురు పెళ్లి విషయమై ఇల్లందకుంట మండలంలోని సీతంపేట కి వచ్చి మళ్ళీ శుక్రవారం ఉదయం పర్లపల్లి కి వెళ్తున్న అని బంధువులకు చెప్పి వెళ్లిందని మధ్యాహ్నం సీతంపేట గ్రామానికి చెందిన రహీమ్ వ్యవసాయ బావిలో చనిపోయిఉన్నాదని విషయం తెలియడంతో మృతురాలి భర్త జోరుక రవి బావి వద్దకు వెళ్లి చూడగా తన భార్య చనిపోయిందని రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు..

# నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలి

మొదటిపేజీ తరువాయి..
ఎన్నికల నిర్వహణపై ఏ.ఆర్.ఓ లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించుకున్న ప్రణాళికను ఈ సందర్భంగా ఏ.ఆర్.ఓ లు తెలియజేశారు. పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, పోలింగ్ శాతం పెరిగేలా ఓటర్ అవగాహన కార్యక్రమాలను ప్రత్యేక కార్యాచరణతో చేపట్టాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల, రామగుండం వంటి అర్బన్ ప్రాంతాలలో ఓటరు నమోదు పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయాలని అన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్లు , పోలింగ్ కేంద్రాలకు త్రాగునీటి సౌకర్యం మొదలగు పనులు నిబంధనలు పాటిస్తూ చేపట్టాలని అన్నారు. ప్రతి ఒక్క ఓటరుకు ముందస్తుగా ఓటర్ స్లిప్పులు అందేలా చూడాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు.

ఎన్నికల సమయంలో ప్రచార సభల నిమిత్తం వీలైనంత వరకు విద్యా సంస్థల మైదానాలను కేటాయించవద్దని అన్నారు. ఎన్నికల సమయంలో నగదు, ఆభరణాలు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని, సామాన్యులను అనవసరంగా ఇబ్బం



దులకు గురి చేయవద్దని అన్నారు. పార్లమెంట్ పరిధిలో విధులు నిర్వహించే ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, ఇతర బృందాలకుఅవసరమైన శిక్షణ అందించాలని, 24 గంటల పాటు 3 షిఫ్టులలో ఎన్నికల విధులు జరగాలని , ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి లో పని తీరు లైవ్ కెమేరాల ద్వారా ఎప్పటికప్పుడు ఎన్నికల పరిశీలకులు గమనిస్తున్నందున వారు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో రైల్వే స్టేషన్లో, బస్టాండ్ లో ప్రత్యేకంగా ఉంటే అక్కడ తప్పనిసరిగా ఒక ఎస్.ఎస్.టి ఏర్పాటు చేయాలని అన్నారు. ఎస్.ఎస్.టి లను ఒకేచోట కాకుండా ప్రతి 20 రోజులకు లోకేషన్ మార్పు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నేపథ్యంలో బ్యాంకర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి అనుమానస్పద లావాదేవీల వివరాలు ఎప్పటికప్పుడు అధికారులకు అందించేలా చూడాలని అన్నారు. ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో జరగాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ హక్కు వినియోగించే అవకాశం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం యంత్రాలు డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలను పక్కాగా ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులతో సమన్వయం చేసుకొని వారి విధులు పక్కాగా నిర్వహించేలా చూడాలని సూచించారు.

ఎన్నికల సందర్భంగా అవసరమైన అనుమతులను అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఏ.ఆర్.ఓ లు అందిస్తారని, హెలిపాడ్ అనుమతులను ఏ జిల్లాలో ఉంటే ఆ జిల్లా ఎన్నికల అధికారులు అందిస్తారని, పార్లమెంటు స్థాయి వాహన అనుమతులు రిటర్నింగ్ అధికారి కార్యాలయం అందిస్తుందని, ప్రచార వాహనాలు అనుమతులు ఏ.ఆర్.ఓ., వాహనాలలో ప్లే చేసే కంటెంట్ కు ఎంసిఎంసి కమిటీ అనుమతి తప్పనిసరి అన్నారు.

సి-విజల్ యాప్ విస్తృతంగా వినియోగించేలా అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న బెల్టు షాపులను అరికట్టాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ తప్పనిసరిగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల, చెన్నూర్, మంథని, పెద్దపల్లి ఆర్డీవోలు, డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాణి రుద్రమదేవి ఉత్తమ పురస్కార్ అవార్డు పొందిన కందికట్ల పద్మ

### 800 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ

### రవీంద్రభారతిలో అవార్డు ప్రధానం




జమ్మికుంట, మార్చి22( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన కందికట్ల పద్మ గత సంవత్సరంలో 800 మంది మహిళలకు టైలరింగ్ శిక్షణ, వృధా క్లాత్ నుండి బాగ్స్ శిక్షణ ఇచ్చి వారికి ఉపాధిని కల్పించినందుకు గాను మాక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ సంస్థ వారు హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో రాణి రుద్రమదేవి ఉత్తమ సేవ పురస్కార్ అవార్డుకి ఎంపిక చేసి మంగళవారం ఆమెకు అందించారు. ఈ సందర్భంగా కందికర్ల పద్మ మాట్లా డుతూ రాణి రుద్రమదేవి ఉత్తమ పురస్కార్ అవార్డుకి ఎంపిక కావడం పట్ల సంతోషిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మహిళలకు వివిధ కళారంగాలలో శిక్షణను అందించి వారు స్వయం ఉపాధి పొందే విధంగా తయారు చేస్తానని తెలిపారు.

## మున్సిపాలిటీ పరిధిలోని పన్నులు పూర్తి స్థాయిలో వసూలు చేయాలి

### మున్సిపల్ కమీషనర్ అయాజ్



జమ్మికుంట, మార్చి22( ప్రజా జ్యోతి) : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, నల్ల పన్నుల బకాయిలు మార్చి 31 లోపు 100% వసూలు చేయాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మొహమ్మద్ అయాజ్ శుక్రవారం అధికారులను ఆదేశించారు. మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ఆర్ ఐ భాస్కర్ ఆధ్వర్యంలో హెల్త్ అసిస్టెంట్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లతో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు 84% వసూళ్లు పూర్తి చేసారని, మిగిలిన మొత్తం త్వరగా పూర్తి చేయాలని కమీషనర్ అయాజ్ అధికారులను ఆదేశించారు. అన్ని మున్సిపాలిటీలతో పోలిస్తే జమ్మికుంట మున్సిపాలిటీ ముందుండాలని ఆలా ముందుండాలంటే దానికి పూర్తిగా వసూలు చేసే పన్నుల ద్వారానే సాధ్యపడుతుందని అయన అన్నారు. ఈ నెల 31 వరకు ఉన్న 90% రిబేట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఇంటిపన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ చెల్లించాలని కమీషనర్ అయాజ్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో మహేష్ లతో పాటు వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సారంగాపూర్ ఎంపీపీ కోల జమునశ్రీనివాస్



సారంగాపూర్, మార్చి 22 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు కోల జమునశ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శాసన మండలి సభ్యుడు జీవన్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా జీవన్ రెడ్డి స్వాగతిస్తూ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రోడ్డు అంచున మృత్యు ప్రమాదాలు

### విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, వ్యవసాయ బావి రూపంలో





కరపట్నం, మార్చ్ 22 (ప్రజాజ్యోతి) కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండల కేంద్రంలోని జాతీయ రహదారి నుండి వీణవంక మండలం చల్లూరు గ్రామం వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో డబుల్ రోడ్డు నిర్మాణం జరిగింది. రోడ్డు నిర్మాణం లో జాప్యం జరిగి రోడ్డుపై గుంతలు ఏర్పడి, కంకర తేలి వాహనాలకు పంక్చర్లు, రాళ్లు ఎగిరి పక్కన వారికి గాయాలవడం, రోడ్డుపై రేగిన దుమ్ము తో దారి కనబడక ప్రమాదాల బారిన పడిన ఘటనలు ఉన్నాయి. కాగా ఇటీవల రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి, తారు పనిని పూర్తి చేశారు. కాగా నిర్మాణానంతరం రోడ్డు అంచున విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, వ్యవసాయ బావి మృత్యు ప్రమాదాలకు నెలవైనట్లుగా మారాయి. ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేయలేదు. మఖ్త గ్రామము దాటాక మొలంగూరు గ్రామ రెవెన్యూ శివారులో రోడ్డు నిర్మాణానికి ముందు ఎత్తుగా నుండి నిర్మాణానంతరం సమాంతరంగా మారి రోడ్డు అంచున విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ మృత్యు ప్రమాదంగా నెలవైంది. రోడ్డుపై ప్రయాణికులకే కాకుండా మేతకు వచ్చే పశువులకు తాకే విధంగా, కూలీ పనులకు వచ్చే మనుషులకు చేతికందే స్థాయిలో ప్రమాదకరంగా మారింది. దీనిపై సమీప రైతులు గుత్తేదారుని ప్రశ్నించగా తమ పనిని తాము పూర్తి చేశామని తెలిపాడని అన్నారు. దీంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించామని దీనిపై అధికారులు రక్షణ చర్యలు చేపట్టడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ముత్తారం గ్రామ ప్రవేశంలో రోడ్డు పక్కన గల వ్యవసాయ బావి డబుల్ రోడ్డు నిర్మాణం అయ్యాక రోడ్డు అంచున మృత్యువుని ముద్దాడ దానికి ప్రమాదకరంగా మారిందన్నారు. సంబంధిత శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే రక్షణ చర్యలను చేపట్టి ప్రయాణికులు, రైతులు, పశువులకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పోస్టల్ శాఖ పొదుపు- భీమా పథకాలపై అవగాహనా సదస్సు

### జైల్ల శాఖ అధికారులకు, ఖైదీలకు అవగాహనా సదస్సు

### పోస్ట్ మాస్టర్ ఉకంటి మహేందర్




జమ్మికుంట, మార్చి22( ప్రజా జ్యోతి): ఆర్థిక సంవత్సరం 2023-24 ముగుస్తున్న సందర్భంగా పోస్టల్ శాఖ సమాజంలోని వివిధ వర్గాలకు పోస్టల్ శాఖ ప్రవేశపెట్టిన అనేక పథకాల పైన అవగాహనా సదస్సులను శుక్రవారం హుజురాబాద్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం లో సబ్ జైలు కారాగారం జైలు సూపెరిండెంట్, సిబ్బంది తో పాటు ఖైదీలకు అవగాహనా సదస్సు నిర్వహించారు... ఈ సందర్బంగా పోస్ట్ మాస్టర్ ఉకంటి మహేందర్ మాట్లాడుతూ "సమాజ ఆర్థిక అభివృద్దికి పోస్టల్ పొదుపు పథకాలు, తపాలా భీమా పథకాలు ఎంతో మేలు చేస్తాయని, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి వయోజనులకు వృద్ధాప్యంలో ఉన్న వారికి సైతం పోస్టల్ పథకాలు వినియోగించుకోవటానికి అర్హులు అని తెలిపారు.. ఆక్సిడెంటల్ భీమా పథకంలో చేరే 18 నుండి 65 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన అటువంటి వాళ్ళు కేవలం సంవత్సరంకు గాను 520 రూపాయలు లేదా 755 రూపాయలు చెల్లించినట్లితే 10 లక్షలు లేదా 15 లక్షలు ప్రమాద భీమాకు అర్హులు అని తెలిపారు, సమాజంలో ఉన్న ప్రతి వ్యక్తి సాంగికరణ చెందాలంటే ఒకరికి ఒకరు పరస్పర సహాయక చర్యలు చేసుకోవాలని మంచిని మార్గ నిర్దేశనం చేసే ప్రతి ఒక్కరి సలహాలు సూచనలు పాటిస్తూ జైలు నుండి సత్ప్రవర్తనతో విడుదలయ్యి తమ కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యత కలిగిన పౌరులుగా ఎదగాలని ఖైదీలకు సూచించారు..తరువాత తపాలా జీవిత భీమా సలహాలు సూచనలను సిపిసి సూపర్వైజర్ పి. అమర్ నాథ్ రెడ్డి తెలిపారు..అవగాహన సదస్సు అనంతరం పలువురు సిబ్బంది తపాలా జీవిత భీమా పథకంలో చేరారు..ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపెరిండెంట్ టి. గణేష్, పోస్ట్ మాన్ సంపత్, హరీష్, రాజేష్, శివాజీ, సత్యం, స్వామి, జైలు సిబ్బంది, ఖైదీలు,వైద్యులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా జరిగిన సమావేశం

### ఆర్ ఎస్ఎంపీ అభ్యర్థి సమావేశానికి మాజీ సర్పంచులు ఎంపిటిసిలతో పాటు నాయకులు దూరం

### తనకు ఓట్లేసి పార్లమెంటుకు పంపాలని విజ్ఞప్తి



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 22 : కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రోజున బి.ఆర్.ఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి బి.ఆర్.ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్లతో పాటు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా వచ్చిన సమావేశానికి మండలంలోని మాజీ సర్పంచులు ఎంపీటీసీలు అందరూ టిఆర్ఎస్ పార్టీ వారే అయినప్పటికీ పట్టుమని పదిమంది కూడా రాలేదు. గ్రామాల్లో గల ముఖ్య కార్యకర్తలు నాయకులు రాలేదు. ఏంపి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ తో పాటు మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఉదయమే వచ్చి కార్యకర్తల రాక కోసం ఎదురు చూడవలసి వచ్చింది. వచ్చిన వారితో నామమాత్రంగా సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన నాకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలను కోరారు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. ధనవంతులకు పేదలకు జరుగుతున్న ఎన్నిక అని ఆయన వివరించారు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాడిన మనకు ఇదేమి కొత్త కాదన్నారు ప్రతి కార్యకర్త మనోధైర్యంతో పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ కుమార్ యాదవ్ కునారం సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొట్టె సుజాత రవి రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నిదానపురం దేవయ్య సింగిల్ విండో వైస్ చైర్మన్ కామెడీ సంధ్య వెంకట్ రెడ్డి ఉపసర్పంచ్ సుధాకర్ఆడెపు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖని లో ఎల్ఐసి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన




గోదావరిఖని, మార్చి 22 (ప్రజా జ్యోతి) గోదావరిఖనిలో శుక్రవారం ఎల్ఐసి నూతన భవనానికి నిర్మాణానికి శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కేసీఆర్ నగర్ లో జరిగిన కార్యక్రమానికి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం జగన్నాథ్ ,జోనల్ మేనేజర్ కేవల్ శ్యామ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జగన్నాథ్ మాట్లాడుతూ గోదావరిఖనిలో ఎల్ఐసి కార్యాలయానికి సొంత భవనాన్ని ఏర్పాటు చేయడం చిరకాల స్వప్నం అన్నారు. భవనం త్వరలో పూర్తి అయ్యేందుకు అన్ని విధాలుగా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రామగుండం బ్రాంచ్ ఆధ్వర్యంలో జగన్నాథ్ కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు , కరీంనగర్ సీనియర్ డివిజన్ మేనేజర్ ఎస్ వి ప్రసాదరావు , భారతీయ జీవిత బీమా ఉన్నతఅధికారులు, బ్రాంచి మేనేజర్ నందిగం శ్రీనివాస రావు , అసిస్టెంట్ బ్రాంచి మేనేజర్ నాగేంద్ర కుమార్, లియాఫీ ఏజెంట్ల సంగం నాయకులు, రామగుండం బ్రాంచి ఏజెంట్ మిత్రులు,ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది, వికాస అధికారులు పాల్గొన్నారు.



## హరితహారాన్ని పెంపొందించేందుకు కృషి

**మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు**

సుల్తానాబాద్ మార్చ్ 22( ప్రజా జ్యోతి)  రానున్న వర్షాకాలంలో హరితహారం పకడ్బందీగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శుక్రవారం హరితహారం కార్యక్రమం కోసం స్థానిక మార్కండేయ కాలనీ సమీపం లోని నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ హరితహారం ద్వారా సకాలంలో వర్షాలు కురుస్తాయని మొక్కలు మానవ జీవనావళికి  ఆక్సిజన్ అందిస్తాయని మొక్కల ద్వారా పచ్చటి వాతావరణం ఏర్పడి కాలనీలు పచ్చదనంతో శోభిలుతాయన్నారు అనంతరం పెరుగుతున్న మొక్కలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ కౌన్సిలర్లు కూకట్ల గోపి చింతల సునీత రాజు దున్నపోతుల రాజయ్య నిషాద్ రఫీక్ నర్సరీ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాలివాహన జయంతి వేడుకలు



సుల్తానాబాద్ మార్చ్ 22( ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల కేంద్రంలో శాలివాహన జయంతి కార్యక్రమాన్ని పట్టణ కుమ్మర శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. శాలివాహన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.కె. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు వాడు,కుమ్మర కులస్తుడు శాలివాహనుడు భారతదేశాన్ని పరిపాలించాడని అన్నారు, శాలివాహనుడు శకం భారత దేశంలో కొనసాగుతున్నదని తెలియజేశారు. ప్రస్తుతం తెలుగు క్యాలెండర్ ప్రకారం  శాలివాహన శకం కొనసాగుతున్నదని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో  పట్టణ అధ్యక్షులు నల్లవెల్లి ప్రభాకర్ పట్టణ ప్రధాన కార్యదర్శి టి.కె. రమేష్,పట్టణ కుమ్మర సంఘం నాయకులు టి.కె సత్యనారాయణ, నాంపల్లి రవీందర్,  విజ్జగిరి తిరుపతి, టీ.కే సతీష్,  విజ్జగిరి సంజీవ్, టి.కే .వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ లో ఓటరు అవగహన సదస్సు






మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 22 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు ఓటర్ అవగహన సదస్సు నిర్వహించారు.మున్సిపల్  కమిషనర్ టి. మోహన్ మెట్ పల్లి తాసిల్దార్ లఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించి పోలింగ్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఓటర్లకు ఓటు హక్కు వినియోగించు కోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్,  సోమిడిశివ, గంగరాణి, జ్యోతి, నిజాం, ఆర్పీలు మున్సిపల్ ఉద్యోగుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సత్యాన్వేషణలో తత్త్వదర్శనము

**ఓరుగల్లులోని  చారిత్రక కాకతీయుల కోటను సందర్శించిన ప్రముఖ పద్యకవి వెంకట్ పలువురిని ఆకర్షింప చేసిన రాతి కట్టడాలు..**



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 22 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలము పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయము, జూనియర్ కళాశాల కు చెందిన ప్రముఖ పద్యకవి,  సంస్కృతోపన్యాసకులు,  మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు,కవియాత్ర, నిర్మలభారతి జాతీయ ప్రధాన కార్యదర్శి, సంస్కృతభాషా ప్రచార సమితి కరీంనగర్, నిజామాబాదు, ఆదిలాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు బి. వెంకట్ కాకతీయుల వరంగల్ కోటలను కవిమిత్రులతో కలిసి సందర్శించారు.జనగాం జిల్లాలోని కొలనుపాకలోగల అతి పురాతన చారిత్రక జైన మందిరము,శివాలయము, రఘునాథపల్లి మండలములోని సర్దార్ పాపన్న గౌడ్ ఖిలాషాపూర్ కోట, శ్రవణ్ కుమార్ గోశాల, వరిపంట సస్యశ్యామల క్షేత్రాలను పర్యటించి,నూతన కవిత్వ రచనకోసం అందమైన ప్రదేశాలను అన్వేషించారు. హైదరాబాదులోని న్యూ ఎరా విద్యాసంస్థల చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ శ్రీభాష్యం శ్రవణ్ కుమార్,యోగా గురువు ఆడెపు ఆంజనేయులు, యస్ కృష్ణమాచార్యులు, న్యూ ఎరా జూనియర్ కళాశాల ఉపన్యాసక బృందము ,ప్రముఖకవులు–మల్లినాథసూరి కళాపీఠం ఏడుపాయల సంస్థాన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దృశ్యకవి అమరకుల చక్రవర్తి,వెలిదె ప్రసాద్ శర్మ, కుడికాల జనశ్రీ జనార్దన్,మోతె రాజ్ కుమార్, వడ్ల వెంకటేశ్, ముదుంబై శేషఫణి, బండారి సుజాతలతో కలిసి వెంకట్ ఆధ్యాత్మిక,చారిత్రక, సాంస్కృతిక, కళా, సాహిత్య క్షేత్రాలను  సందర్శించారు.ప్రత్యక్షంగా చూడడమువలన  పురాతనమును వెలికి తీయవచ్చనే ఉద్దేశ్యముతో ఆయన ఈ పర్యటన చేపట్టారు.నాటి చారిత్రక  కాకతీయుల వంశము, నాటి సంస్కృతి, నాటి స్థల పురాణము, నాటి ఇతిహాసము మరింత వెలికి తీయవచ్చనే లక్ష్యముతో వరంగల్ లోని చారిత్రక ప్రదేశాలను పరిశీలించారు.ప్రతాపరుద్రుని పరిపాలన రాజ్యం, కాకతీయుల ఆడపడుచు రుద్రమదేవి నిర్మించిన అందమైన కోటలు ,బురుజులు, నాటి రక్షణ కవచాలు, నాటి చెరువులు, నాటి శైవతత్త్వ శివాలయాలు, ఆరాధ్య దేవత ఏకవీరాదేవి  గుడి,  కోటగోడలుతదితరమువాటిని ప్రత్యక్షంగా చూడడమువలన చరిత్రను, సంస్కృతిని కవిత్వము ద్వారా  మరింత వెలికి తీయవచ్చనే భావనతో కాకతీయుల ఓరుగల్లును శుక్రవారంసందర్శించినట్లు చెప్పారు. అక్కడే చారిత్రక ఆనవాళ్ళను చూస్తూ కవితా పంక్తుల్లో తనదైనా శైలిలో కొంత కవిత్వమునుఆవిష్కరించారు.అక్కడిగార్డులను ,పర్యాటక గైడులను అడిగితెలుసుకున్నారు.కవిత్వముద్వారా, కథల ద్వారా, పద్యాల ద్వారా త్వరలో సమాజమునకు అందించగలనని వెంకట్ చెప్పారు.నవ్యకవిత్వము నవ్య సమాజమును నిర్మాణము చేయగలదని చెప్పారు.రచనల ద్వారా చారిత్రక, సంస్కృతి వైభవమును వెలికితీత వచ్చనిచెప్పారు.తరతరాలవారికి తరగని సాహిత్య సంపదను అందించవచ్చు అని తెలిపారు.చూసిన చారిత్రక ప్రదేశాలపై సమాజమునుచైతన్యపరిచే  కవిత్వమును కథలు ,పద్యాలు, వచన, గేయ  ప్రక్రియల్లో రచనలను త్వరలో రచించగలనని ఆయన వివరించారు.

# ప్రజల ఇళ్ళ ముందు నిలుపుతున్న ఇసుక లారీలు





మంథని, మార్చి 22 (ప్రజా జ్యోతి) మంథని మునిసిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డు గంగాపురిలో ఇసుక లారీలు నివాస గృహాలకు అడ్డంగా నిలపడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంట్లోనుంచి బయటకు వెళ్లాలన్నా, బయట నుంచి ఇంట్లోకి వెళ్లాలన్నా లారీలు అడ్డుగా ఉండడంతో వల్ల వేరే దారి లేక సతమతమవుతున్నారు. గంగాపురి స్టేజి వద్ద నిబంధనలకు విరుద్ధంగా జన సమర్థం గల ప్రమాదకరమైన మూలమలుపు వద్ద ఏర్పాటు చేసిన వే – బ్రిడ్జి (కాంటా) వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. గంగాపురి స్టేజి నుంచి ప్రతి దినం వేళాపాల లేకుండా అర కిలో మీటర్ల దూరం వరకు కాంట తూకం కోసం గంటల తరబడి నిలిచి ఉండే ఇసుక లారీల వల్ల ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అస్తవ్యస్తంగా నిలుపుతున్న ఇసుక లారీల వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో నని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరిగి ఎవరి ప్రాణం మీదికి వస్తుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వాహనదారులు ప్రయాణిస్తున్నారు.ప్రతి రోజు లారీలు డ్రైవర్లకు వాహనదారులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి.లారీల రాక పోకల వల్ల దుమ్ము ధూళితో ప్రజాజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. కాంట యజమాని ధన దాహానికి పరోక్షంగా పరిసర ప్రాంతాలలోనీ నివాస గృహాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా వే బ్రిడ్జ్ (కాంట)**

నాలుగు రోడ్ల కూడలిని ఆనుకొని ఇరుకైన ప్రదేశంలో నిత్యం జనసంచారం ఉండి మంథని నుంచి జమ్మికుంట వరకు ప్రయాణించే రద్దీ మార్గంలో తూనికలు కొలతల శాఖ అధికారులు, మునిసిపాలిటీ అధికారులు ఎలా అనుమతి ఇచ్చారో అంతు పట్టడం లేదు. ప్రజల శ్రేయస్సును ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వే – బ్రిడ్జిని ఇక్కడి నుండి తరలించి ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు మెరుగుపరిచి స్థానికులకు ఇసుక క్వారీల లారీల వల్ల ఇబ్బందులు లేకుండా చూడాలని గంగాపురి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జమ్మికుంట పట్టణంలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి రథోత్సవం

**స్వామియే శరణమయ్యప్ప నామస్మరణతో మార్మోగిన పట్టణం**

**కన్నె స్వాముల నాట్య ప్రదర్శనకు మంత్ర ముగ్ధులైన భక్తులు**

**మహిళల బోనాల నృత్యాలతో స్వామి వారికి రథోత్సవం**



జమ్మికుంట,మార్చి22 ( ప్రజా జ్యోతి) : జమ్మికుంటలో మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం 25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకాలు శుక్రవారం హట్టహాసంగా ప్రారంభమయ్యాయి.. గురుస్వామి బ్రహ్మశ్రీ వెంకటేష్ శర్మ, దేవాలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.. శుక్రవారం  జమ్మికుంట పట్టణంలో వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి రథోత్సవం స్థానిక బొమ్మలగుడి శివాలయం నుండి ప్రారంభించి కన్నె స్వాముల నాట్య ప్రదర్శన,మహిళల బోనాల నృత్యాలతో స్వామి వారికి స్వాగతం పలుకుతూ రథోత్సవం నిర్వహించారు. కన్నె స్వాముల నాట్య ప్రదర్శనకు పట్టణ వాసులు మంత్ర ముగ్ధులైనారు..25వ వార్షికోత్సవ ద్వితీయ పుష్కర మహా కుంభాభిషేకాలు శుక్రవారం 22 నుండి తేది 25 సోమవారం వరకు నిర్వహిస్తారు. తేది 23 శనివారం యాగప్రవేశం, తేది 24 ఆదివారం నవ చండీ హోమములు,తేది 25 సోమవారం మహా కుంభాభిషేకములు నిర్వహిస్తామని దేవాలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి మంగళహారతులతో స్వాగతం పలికారు..







## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడ్డ కార్యకర్తలకు పదవులు కేటాయించాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి రేణుక-శివకుమార్ గౌడ్

జమ్మికుంట, మార్చి 22( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పదవులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పూదరి రేణుక– శివకుమార్ గౌడ్ కోరారు.తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి వారు పలు విషయాలను మంత్రి దృష్టికి తీసుకవెళ్లారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని పార్టీకి వెన్నంటి ఉండి అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు మాత్రమే ప్రభుత్వ నామినేటెడ్ పదవులు కానీ పార్టీ పదవులు కానీ ఇవ్వాలని వారు కోరినట్లు తెలిపారు. కొంతమంది ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు వారి స్వలాభం,స్వార్థం కోసం ఇతర పార్టీల నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు ఎలాంటి నామినేటెడ్ పదవులు కానీ పార్టీ పదవులు కానీ కేటాయించవద్దని కోరినట్లు తెలిపారు..ఇదే విషయమై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

### ముదిరాజ్ నూతన కళ్యాణ మండపం ప్రారంభం

గంగరావుపేట మార్చి 22 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండల ముదిరాజ్ సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ముదిరాజ్ నాయకులు ప్రారంభించారు. ముందుగా ముదిరాజ్ నాయకులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం యాగం నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ అందరూ ఒక్క తాటిపై ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్ష హనుమాన్లు, మండల అధ్యక్షుడు లక్ష్మణ్, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాసాల వేళ మసీదులు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 22 ( ప్రజా జ్యోతి) : పవిత్ర రంజాన్ ఉపవాసల సందర్భంగా కోరుట్ల, మెట్ పల్లి పట్టణాలలో గల మసీదులలో శానిటైజేషన్ నిర్వహిస్తూ.. ఆయా ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ కోరారు. ఆయన శుక్రవారం హైదరాబాదు నుండి మెట్ పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పవిత్ర రంజాన్ ఉపవాసాల సందర్భంగా మసీదులలో అపరిశుభ్రతకు తావు లేకుండా పారిశుద్ధ్య కార్మికులు నిత్యం అందుబాటులో ఉండేలా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేస్తూ పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైనంత మేరకు నీళ్ల ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలని కోరారు.



# సమృద్ధిగా త్రాగునీటి సరఫరా జరిగేలా పటిష్ట కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- క్షేత్రస్థాయి వాస్తవిక పరిస్థితుల నివేదికను మంగళవారం నాటికి అందించాలి
- అవసరమైన పనులను వారం రోజులలో ప్రారంభించాలి
- ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ వార్డులలో ఒక ప్రత్యేక అధికారిని త్రాగునీటి కోసం కేటాయింపు
- త్రాగునీటి సరఫరాపై సంభందిత శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి–22: రాబోయే వేసవి కాలంలో సమృద్ధిగా త్రాగునీరు అందించే విధంగా పటిష్ట కార్యాచరణ రూపొందించి దాని అమలుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి రాబోయే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాపై మండల, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాబోయే ఎండాకాలం దృష్ట్యా త్రాగునీటి సరఫరా పకడ్బందీగా ఉండేలా చూడాలని, చిన్న ఇబ్బంది ఎదురైనా సమస్య తీవ్రత ఎక్కువ చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని, పక్కా ప్రణాళికతో మనం చర్యలు తీసుకుంటే ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీటి సరఫరా చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఉన్న ప్రతి వార్డు, మున్సిపల్ వార్డులు, చివరి హ్యాబిటేషన్ వరకు త్రాగునీటి పరిస్థితిపై మండల ప్రత్యేక అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు క్షేత్ర స్థాయిలోపర్యటించి వాస్తవిక నివేదికను మంగళవారం సాయంత్రం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి గ్రామం, ప్రతి బస్తీ, ప్రతి మున్సిపల్ వార్డులో త్రాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలని, నీటి లీకేజీలను ఎప్పటికప్పుడు నియంత్రించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు. త్రాగునీటి సరఫరా హెడ్ డిస్ట్రిబ్యూటర్ ఇంట్రా స్థాయిలో నీటి లెవల్ ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఏదైనా సమస్య అయితే సకాలంలో స్పందించి వాటిని త్వరగా పరిష్కరించేలా చూడాలని అన్నారు. జిల్లాలో త్రాగునీటి సరఫరా కోసం స్థానిక సంస్థలు గ్రామ పంచాయతీల వద్ద అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకొని అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, స్థానిక సంస్థల పరిధిలో చేయు పనుల కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళి అడ్డు రాదని కలెక్టర్ తెలిపారు. అందుబాటులో ఉన్న నిధులతో చేపట్టే పనులు వారం రోజులలో గ్రౌండ్ అయ్యే విధంగా చూడాలని , నిధులు అందుబాటులో లేనిపక్షంలో సదరు పనుల వివరాలు ప్రతిపాదనలు సమర్పిస్తే అవసరమైన నిధులు సర్దుబాటు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలలో ప్రతి వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని కేటాయిస్తూ నీటి సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాపై సమీక్షిస్తూ, నీటి సమస్య ఉత్పన్నమైన చోట సంబంధిత అధికారితో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు స్థానిక సంస్థల కలెక్టర్ అధ్యక్షతన రివ్యూ సమావేశాలు జరుగుతాయని, త్రాగునీటి సమస్యలపై ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది జరిగిన అందులో సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే వేసవిలో ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరా చేపట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, నీటి లీకేజీలను సత్వరమే పరిష్కరిస్తూ చర్యలు తీసుకోవాలని, అవకాశం ఉన్నచోట హ్యాండ్ పంపులు, నీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మండలాల వారీగా త్రాగునీటి సరఫరా స్థితిగతులపై మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో., జిల్లా పంచాయతీ అధికారి, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యూ ఎస్., పబ్లిక్ హెల్త్ ఈ.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, డి.ఈ.ఈలు, డివిజనల్ పంచాయత్ అధికారులు, ఎం.పి. ఓలు, ఏ.ఈ.ఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## సాటి మనిషిని ప్రేమిస్తూ పేదవాడికి చేయూతనిస్తూ జీవనం సాగించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### దావత్-ఎ-ఇఫ్తార్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి– 22: మన జీవితాలను మానవతా విలువలతో గడపాలనేదే సర్వ మతాలు బోధించే అంశమని, మార్గాలు వేరైనప్పటికి మనందరి లక్ష్యం ఒకటేనని, సాటి మనిషిని ప్రేమిస్తూ పేదవాడికి చేయూతనిస్తూ జీవనం సాగించాలనీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన దావత్–ఎ–ఇఫ్తార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసం 3 అంశాలను బోధిస్తుందని , మనలో ఉన్న కోపాన్ని తగ్గించుకొని సహనాన్ని పెంచుకోవాలని, తప్పులను సాహసంగా ఎదిరించడం, బయట తప్పులనే కాకుండా మన లోపల మనం చేసే తప్పులను సైతం గుర్తించి వాటిని ఎదిరించి మన లోపాలను సరి చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. మూడవ అతి ముఖ్యమైన అంశం సమాజంలో పేదరికంలో ఉన్న వారికి తప్పనిసరిగా మన వంతు సహాయం అందజేయాలని కలెక్టర్ తెలిపారు. పేదల యొక్క ఆకలి, దాహం విలువ మనకు తెలియాలని పవిత్ర రంజాన్ మాసంలో భగవంతుడు ఉపవాసం చేయాలని ఆదేశించారని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రపంచంలో ఉన్న అన్ని మతాలు మనల్ని విలువలతో కూడిన జీవనం గడపాలనే బోధిస్తాయని , మన చుట్టూ ఉన్న అందరిని ప్రేమించాలని, అందరితో కలిసి ఐకమత్యంతో ముందుకు సాగాలని, ఒకరి నమ్మకాలను మరొకరు గౌరవించాలని కలెక్టర్ అన్నారు. రంజాన్ మాసంలో పేదలకు తన సంపాదనలో 2.5 శాతం జకాత్ కింద సహాయం చేయాలని భగవంతుడు నిర్దేశించారని, మనం అందించే సహాయం పండుగ కంటే ముందు అందిస్తే పేదవారు సైతం పండగ చేసుకుంటారని, మనం తినే ఆహారం, మనం వేసుకునే బట్టలు స్థాయిలోనే మనం అందించే సహాయం కూడా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పవిత్ర రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ , ఇతర యూనియన్ల నాయకులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేస్తూ భగవంతుడు నేర్పిన సిద్ధాంతాలను పాటిస్తూ శాంతి యుతంగా ఇతరులకు మన వీలైన సహాయ, సహకారాలు చేస్తూ మన జీవనం కొనసాగించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమ్మద్ మేరాజ్ మహమూద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్, టి.జి.ఓ., టి.ఎన్.జి.ఓ., టి.ఆర్.ఈ.ఎస్.ఏ., ఎం. ఈ. డబ్ల్యూ.ఏ. యూనియన్ ప్రతినిధులు, మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ మోహిఉద్దీన్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. వజాహత్ అలీ, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి పోస్టులకు ఈ నెల 28 న ఎన్నికలు



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 22 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మున్సిఫ్ మెజిస్ట్రేట్ బార్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి పోస్టులకు ఈ నెల 28 న ఎన్నికలు నిర్వహిస్తున్నట్టు ఎన్నికల అధికారులు మగ్గిడి వెంకట నర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటస్వామి, పసునూరి శ్రీనివాస్ లు తెలిపారు. శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వారు మాట్లాడుతూ, అధ్యక్షుడు విభాగానికి మొత్తం నాలుగు నామినేషన్లు రాగా, ఇద్దరు విత్ డ్రా చేసుకోగా మిగిలిన ఇద్దరితో పాటు, ప్రధాన కార్యదర్శి పోస్టుకి కూడా పోటీలో ఉన్న ఇద్దరి మధ్య కలిపి ఈ నెల 28 న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. కాగా ఉపాధ్యక్షుడు గా ఎల్మల రాంబాబు, సంయుక్త కార్యదర్శిగా రాంపల్లి జగన్, కోశాధికారిగా రాజేష్ శెట్టి, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యాదర్శులుగా మగ్గిడి హరిభూషన్, మగ్గిడి నర్సయ్యలు, లైబ్రరీ కార్యదర్శిగా కోట రాజారెడ్డి, లేడీ రిప్రెజెంటివ్ గా కాజీపేట స్రవంతి, సీనియర్ ఈసీ మెంబెర్లుగా ఒజ్జెల శ్రీనివాస్, అలాల సత్యనారాయణ, సురభి అశోక్ లు జూనియర్ ఈసీ మెంబెర్లుగా మన్నె గంగాధర్, వాల్గోట్ మహేష్, కొమిరెడ్డి శేషగిరి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అధ్యక్ష, కార్యదర్శులకు ఏప్రిల్ 1 న బాధ్యతలను అప్పజెపుతామని ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు తెలిపారు.



# ఇచ్చిన హామీలను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

**కళ్యాణ లక్ష్మీ పథకం కి లక్ష తో పాటు తుల బంగారం ఎక్కడ?**
**హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, మార్చి22(ప్రజా జ్యోతి): హుజరాబాద్ నియోజకవర్గం లోని గురువారం సాయంత్రం మండలంలోని 62 మందికి కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన అధికారులు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగా లక్ష రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం విడ్డూరంగా ఉందని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.. కమలపూర్ మండలంలో పలు శుభకార్యాలకు హాజరు అయిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన విధంగా పెళ్లయిన ప్రతి ఆడ బిడ్డకు లక్ష 116 రూపాయలతో పాటు తుల బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు గత ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష 116 రూపాయలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం ఇవ్వకుండా ఒక లక్ష రూపాయల చెక్కును మాత్రమే ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన ఆడబిడ్డలకు ఆడబిడ్డ పుడితే 13వేలు , మగ బిడ్డ పుడితే 12 వేల రూపాయలతో పాటు కెసిఆర్ కిట్ ఇచ్చి ఇలాంటి ఖర్చు అండగా నిలిచిందని అన్నారు.. కానీ ఇప్పటి ప్రభుత్వం కెసిఆర్ కిట్ ఇవ్వకుండా డబ్బులు ఇవ్వకుండా చేతులు ఎత్తేసిందని అన్నారు. ప్రజలకు మేలయ్యే విధంగా పథకాల అమలు చేయాలి కానీ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను కొనసాగించకుండా లబ్ధిదారులకు అన్యాయం చేయొద్దని అన్నారు. ఇప్పటికైనా వారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ప్రతి ఆడబిడ్డకు లక్ష 116 తో పాటు తులా బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో
# విలేకరుల కు ఇఫ్తార్ విందు




జమ్మికుంట, మార్చి22 ( ప్రజా జ్యోతి): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) హుజురాబాద్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ముస్లీం పాత్రికేయులు, అధికారులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. పాత్రికేయులు అంటే కేవలం సమాజంలోని సమస్యల పట్ల జవాబుదారిగా ఉండటమే కాకుండా అన్నీ మతాలను గౌరవిస్తూ ఉంటామని జమ్మికుంట జర్నలిస్టులు ఈ సందర్భంగా వెల్లడించారు. ఇఫ్తార్ విందుకు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్, మహమ్మద్ అయాజ్ జమ్మికుంట టౌన్ సీఐ వి.రవి, ఎస్ బీ అలీం పాష హాజరయ్యారు. వారు మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా జమ్మికుంట పట్టణ విలేకరులు ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పవిత్ర మాసంలో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని వెల్లడించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షులు సౌడమల్ల.యోహాన్, కార్యదర్శి రాధాకృష్ణ, కమిటీ సభ్యులు కొండ విజయ్,దయ్యాల సుధాకర్,రాజేంద్రప్రసాద్, రఫిక్, ఖాజా ఖాన్,రవి కృష్ణ,సంతోష్,సంపత్, దేవేందర్, రాజేందర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ స్థాయి నుండి ఎంపీగా ఎదిగిన బండి సంజయ్

**వేల కోట్లు ఎలా వచ్చాయో శ్వేతపత్రం విడుదల చేయాలి**
**గంగులకు పోటీ ఇవ్వకుండా బండి ప్రజాహిత యాత్ర**
**పిసిసి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్**



కరీంనగర్, మార్చి 22, (ప్రజాజ్యోతి): కరీంనగర్ నగరంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంజన్ కుమార్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బండి సంజయ్ మరోసారి గెలుపొందనున్నారని బిజెపి శ్రేణులు భ్రమ పడుతున్నారని, ఐదు సంవత్సరాలలో మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం తప్ప కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయని బండి సంజయ్ కి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరనే విషయాన్ని బిజెపి శ్రేణులు గుర్తించాలన్నారు. గుట్కా, మట్కా లాంటి చిల్లర వ్యాపారాలు చేసుకునే బిజెపి నేతలకు పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయి లేదన్నారు. గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్నటువంటి పొన్నం ప్రభాకర్ గారు కరీంనగర్ టు తిరుపతి రైలు, మాతా శిశు సంరక్షణ కేంద్రం, పాస్పోర్ట్ కేంద్రం, నియోజకవర్గ స్థాయిలో కేంద్రీయ విద్యాలయాలు, బీడీ కార్మికుల ఆసుపత్రి, ఎఫ్ఎం రేడియో స్టేషన్, మోడల్ స్కూల్, సైనిక్ స్కూల్, స్పోర్ట్స్ స్కూల్ లాంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, పదవి కంటే పార్టీ ముఖ్యమనే సిద్ధాంతాన్ని నమ్మిన పొన్నం ప్రభాకర్ గారు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ నుండి పోటీ చేయాలని నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు కోరినప్పటికీ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకే వారు హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలవడం జరిగిందని, హుస్నాబాద్ నియోజకవర్గంలో గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమం, నియోజకవర్గస్థాయిలో ప్రజల సమస్యలు రైతాంగ సమస్యలు తదితర అంశాలపై వారు చేసిన పోరాటపటిమను, ప్రజా సమస్యలను పరిష్కరించాలనే వారి పట్టుదలను విద్యార్థి దశ నుండి ఎంపీగా దిగిన వారి నాయకత్వ లక్షణాలను గుర్తించిన హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు వారిని గెలిపించడం జరిగిందని అది వారి గొప్పదనం అని అన్నారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎన్నికల సమయంలో ఈ నియోజకవర్గంలో నుండి బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యేగా బరిలో నిలిచినప్పటికీ గంగుల కమలాకర్ ను గెలిపించాలనే వ్యూహంలో భాగంగానే ఎన్నికల సమయంలో ప్రజాహిత యాత్ర పేరుతో నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా పరోక్షంగా గంగుల ఎన్నికకు సహకరించింది వాస్తవం కాదా అని ప్రశ్నిస్తున్నామన్నారు. బండి సంజయ్ సమర్థుడైన నాయకుడు అయితే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి ఎందుకు తొలగించినారో వాస్తవాలు తెలియజేయాలన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన బండి సంజయ్ రాష్ట్రానికి గాని హిందూ సమాజానికి కానీ ఒరగబెట్టింది ఏమిటి, 30 రోజుల్లో ఆరు నియోజకవర్గాల్లో ప్రజా హిత యాత్ర చేపట్టిన బండి సంజయ్ తమ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కంటే తనకు తాను సొంత డబ్బా కొట్టుకునే ప్రయత్నమే చేశారని, బండి పాదయాత్ర చేపట్టిన నియోజకవర్గాల్లో ఒక్క సీటు గెలవక పోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ ఎందుకు కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయలేదు, కరీంనగర్ జైల్లో కెసిఆర్ కు గదులు సిద్ధం చేశామని త్వరలోనే అరెస్టు చేసి జైలుకు తరలిస్తామని నాడు ప్రగల్భాలు పలికిన బండి సంజయ్ ఎందుకు మౌనంగా ఉండిపోయారు అలాగే మాజీ మంత్రి గంగుల కమలాకర్ మైనింగ్ మాఫియాలో ఈడీ విచారణను ఎదుర్కొన్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పార్లమెంటు సభ్యునిగా మైనింగ్ మాఫియాలో జరిగిన అవక తవకలపై నిజా నిజాలు ప్రజలకు ఎందుకు తెలియజేయలేదు, ఈ వ్యవహారంలో మంత్రి గంగుల నుండి పెద్ద మొత్తంలో బండి సంజయ్ కు ముడుపులు అందినాయని వస్తున్న ఆరోపణలను బండి సంజయ్ ఎందుకు ఖండించలేదు. స్మార్ట్ సిటీ పనుల వ్యవహారంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ నాయకునిగా నేను ఢిల్లీలో ఫిర్యాదు చేసినప్పటికీ దీనిపై బండి సంజయ్ ఎందుకు స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలపై ఆ పథకాలను వినియోగించుకుంటున్న ప్రజలను, మీ పార్టీ కార్యకర్తలను అడిగి తెలుసుకోవాలి తప్ప అనవసరంగా కాంగ్రెస్ పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రోళ్ళ సతీష్, మాజీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహమ్మద్ అమీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు తెలంగాణశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 22 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా పిఆర్ టి యు తెలంగాణ..వ్యవస్థాపక అధ్యక్షుడు , టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి పిలుపు మేరకు శుక్రవారంసభ్యత్వ నమోదు కార్యక్రమం లోభాగంగా పి ఆర్ టి యు తెలంగాణ జగిత్యాల అధ్యక్షుడు గాదె నర్సింగరావు , పి ఆర్ టి యు తెలంగాణ మోడల్ స్కూల్స్ రాష్ట్ర ప్రతినిధి రాజు జాదవ్ అధ్వర్యంలో కోరుట్ల మండలంలోని జడ్పిహెచ్ఎస్ యూసుఫ్ నగర్ ఎమ్మార్పీఎస్, యూసుఫ్ నగర్, ఎంపీపీ ఎస్ ఐలాపూర్, మెట్‌పల్లి మండలంలోని యుపిఎస్ చింతల్‌పేట, టి ఎం ఆర్ ఎస్ ఎస్ మెట్ పల్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది., ప్రతి స్కూల్ లో వంద శాతం సభ్యత్వం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. అన్నీ కేడర్ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు ఎజెండాగా, గాల్ రెడ్డి హర్షవర్ధన్రెడ్డినాయకత్వంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార దిశగా ముందుకు కదులుతున్నారన్నారు.ప్రతి ఉపాధ్యాయుడు హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వాన్నీ బలపరుస్తు సభ్యత్వం తీసు కోవడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు గాదె నర్సింగ రావు, రాజు జాదవ్ లు మాట్లాడుతూ హర్షవర్ధన్ రెడ్డి గారి నాయకత్వం లో సిపిఎస్ రద్దు,డీఏ బకాయిలు, మైనార్టీగురుకులఉపాధ్యాయుల,సమస్యలు,ఆగిపోయిన బదిలీ లూ, పదోన్నతులు, అన్నీ రకలా సమస్యలు అతి త్వరలోపరిస్కారంఅవుతాయని తేలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు, మహేష్, యాదగిరి , టి ఎం ఆర్ ఎస్ ప్రిన్సిపాల్ తిరుపతి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖని లో ఘనంగా దుర్గామాత విగ్రహ ప్రతిష్ట

**ప్రత్యేక పూజలు చేసిన సింగరేణి ఆర్జీవన్ జి ఎం**

గోదావరిఖని, మార్చి 22 (ప్రజా జ్యోతి) రామగుండం సింగరేణి ఏరియా సివిల్ డిపార్టమెంట్ సెక్టార్ 2 న్యూ పిల్లర్డ్ వద్ద నూతనంగా నిర్మించిన దుర్గా దేవి ఆలయంలో శుక్రవారం ఉదయం దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.వేద పండితులు రాంబట్ల కార్తీక శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్.జి.1 జి.యం చింతల శ్రీనివాస్, చింతల లక్ష్మీ శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి కరుణ కటాక్షాలతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.విధి నిర్వహణలో కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు, ఇబ్బందులకు గురికాకుండా అమ్మవారు కాపాడాలని ఆకాంక్షించారు. అనంతరం జీఎం చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరారావు,వరిప్రసాద్, వసంతా కుమార్, యుగంధరరెడ్డి, పెద్దపెల్లి శ్రీనివాస్,మల్లయ్య, బాస్కర్, సమ్మయ్య, బుచ్చిరెడ్డి, సంపదకుమారి, సతీశ్, సుధాకర్, రాజలింగం ,వంగవీరస్వామి ,దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.





# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

మెట్ పల్లి ప్రతినిధి మార్చ్ 22 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ టీ. మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం పారిశుద్ధ్య పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 11వ వార్డ్ 23 వ వార్డు, 26 వార్డ్ లలో శానిటేషన్ పారిశుద్ధ్య పనులను పరిశీలించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు వార్డులలో మురికి కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రజలు కూడా పారిశుద్ధ్య సిబ్బందికిసహకరించాలని కోరారు. రోడ్లపై కానీ మురికి కాలువలో కానీ చెత్త వేసినట్లయితే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. చెత్తను మున్సిపల్ వాహనాలకు అందివ్వాలన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది పనులలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ముజీబ్, నరేష్, నిజాం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిలో కాలుజారి పడి వ్యక్తి మృతి

మల్లాపూర్ మార్చి 22, ప్రజా జ్యోతి: ప్రమాదవశాత్తు కాలుజారి గోదావరిలో ఉన్న మడుగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉపాధి నిమిత్తం నిర్మల్ జిల్లా సోను మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన పుట్ట గంగారం(55) మల్లాపూర్ మండలంలోని పాత దాం రాజ్ పల్లి గ్రామంలో వలస వచ్చి ఉపాధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.కాగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో వాల్గొండ గ్రామంలో బర్లకి మేత మేపడానికి వెళ్లి ప్రమాదవశాత్తు గోదావరి లో ఉన్న బురద మడుగులో పడి మృతి చెందినట్లు పోలీసులు వివరించారు. మృతుని బంధువుల సమాచారం మేరకు దరఖాస్తు చేసుకుని కేసు నమోదు చేసుకున్నట్లు మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు.



# ఓటు హక్కు అందరి బాధ్యత

**మల్లాపూర్ మండల తహసిల్దార్ వీర్ సింగ్**

మల్లాపూర్ మార్చ్ 22,ప్రజాజ్యోతి: ఓటు హక్కు అందరి బాధ్యతగా గుర్తించాలని మల్లాపూర్ మండల తహసిల్దార్ వీర్ సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ సమావేశ హాల్లో గ్రామస్తులతో లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఓటింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో విర్ సింగ్ మాట్లాడుతూ సమాజంలో ఓటు ప్రాధాన్యత తెలుపాల్సిన బాధ్యత యువకులపై ఎంతైనా ఉందన్నారు.భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటు హక్కు ఒక వజ్రాయుధమని, రానున్న ఎన్నికల్లో 85 ఏళ్లు నిండిన వయోవృద్ధులు ఇంటి నుంచే ఓటు వేసే సౌకర్యం ఎన్నికల కమిషన్ కల్పించిందని,వారు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూమేశ్వర్, ఆర్ఐ సురేష్, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతవుతా..

**--ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తా**
**--ఐదేళ్లలో అభివృద్ధి చేయలేని బండి సంజయ్**
**--బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్**



కరీంనగర్, మార్చి 22, (ప్రజాజ్యోతి): ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఆపదలో అండగా ఉంటానని, ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతునవుతానని, ప్రజలు ఒక్కసారి ఆలోచన చేసి తనను గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్అర్ కళాశాల మైదానంలో నగర మేయర్ సునీల్ రావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ సతీష్,నగర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తాను 2019లో ఎంపీగా ఓటమి చెందిన కూడా కరీంనగర్ లోనే నివాసం ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉన్నానని, కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో లేడని పేర్కొన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసే దమ్ము తనకు ఉందని... కానీ బండి సంజయ్ ఎంపీ అయ్యాక అభివృద్ధి కోసం నయాపైసా నిధులు తేలేదని పేర్కొన్నారు. పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై ప్రశ్నించే నేను ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకొచ్చాను....కొత్తపల్లి నుంచి మనోహర బాద్ వరకు రైల్వే లైన్ తెచ్చానన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఎంపీగా గెలిపిస్తే ట్రిబుల్ ఐటీతో పాటు పరిశ్రమలను తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనీల్, జక్కుల నాగరాజు యాదవ్, సాయి, వెంకట్, శేఖర్ రావు, ఏనుగు తిరుపతి రెడ్డి, ఆనంద్, దూలం సంపత్, సూరి, అనీల్, సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

# గర్భిణీ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు యాక్టివ్ గా ఉండాలి**
- **డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు చేయాలి**
- **మన ఆహారపు అలవాట్లపై మన బిడ్డ ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని గమనించాలి**
- **సామూహిక శ్రీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మార్చి-22: మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలో తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చురుగ్గా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మనం ఆరోగ్యంగా ఉంటూ మంచి ఆహారం తీసుకుంటే మన బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారనే అంశాన్ని మహిళలు గుర్తించుకోవాలని కలెక్టర్ అన్నారు. మహిళలు ప్రెగ్నెన్సీ సమయంలోఆనందంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలని , పాలు, పండ్లు, పప్పు ధాన్యాలు, గుడ్డు వంటి పోషక విలువలు గల ఆహారం సమృద్ధిగా తీసుకోవాలని అన్నారు. ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు చురుగ్గా ఉండాలని ప్రతి రోజు కొంత దూరం నడిచే అలవాటు చేసుకోవాలని, మనసు ప్రశాంతంగా ఉంచుకోవాలని, డాక్టర్లు, ఆశా కార్యకర్తలు సూచించే వ్యాయామాలు తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ కోరారు. మనం ఆరోగ్యవంతంగా ఉంటూ డాక్టర్లు సూచించే వ్యాయామాలు చేస్తే మనకు ప్రసవం సాధారణంగా సులభంగా పూర్తవుతుందని, మన ఇంట్లో పెద్దమ్మలకు, అమ్మలకు సాధారణ ప్రసవం జరిగిందని, సాధారణ ప్రసవాల వల్ల అనేక లాభాలు ఉంటాయని, సాధారణ ప్రసవాలతో మహిళలు త్వరగా కోలుకుంటారని , బిడ్డల ఆరోగ్యానికి సాధారణ ప్రసవాలు మేలు చేస్తాయని, సిజేరియన్ ఆపరేషన్ల జోలికి వెళ్ళవద్దని కలెక్టర్ తెలిపారు.దేశానికి భవిష్యత్తైన పిల్లలను గర్భిణి మహిళలు మోస్తున్నారని, మీ ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎక్కువ మందికి ఆడపిల్లలు పుట్టాలని తను ఆకాంక్షిస్తున్నానని, మన ఇంట్లో పిల్లలను మగ, ఆడ భేదం లేకుండా సమానంగా చూస్తూ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ చేతుల మీదుగా కార్యక్రమానికి విచ్చేసిన గర్భిణీ మహిళలకు శ్రీమంతం, పసిపిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసనం నిర్వహించారు. అనంతరం పోషణ్ పక్వాడ పక్షం సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిచే చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ పి.కృపా బాయి, సి.డి.పి.ఓ. కవిత, అంగన్వాడీ సూపర్వైజర్ లు, టీచర్ లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి**
**పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**




పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 22: పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలనీ రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ ., (ఐజి) తెలిపారు. శుక్రవారం గోదావరిఖని పట్టణం కేంద్రంలో ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా, ప్రజలు తామ ఓటు హక్కు వినియోగించుకునెలా వారిలో నమ్మకం, భరోసా, భద్రత కలిగేలా గోదావరిఖనికి వచ్చిన సీఆర్పీఎఫ్ బలగాలతో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గాంధీ చౌక్ మీదుగా లక్ష్మి నగర్ రమేష్ నగర్, తిలక్ నగర్, పరరామ్ నగర్ నుండి జవహర్ లాల్ నెహ్రు స్టేడియం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లలో ఎలాంటి భయాందోళనకు తావు లేకుండా చేయడంలో భాగంగా స్థానిక పోలీసులు, సిఆర్పిఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలందరికీ ఎన్నికల పట్ల భద్రత, భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా సమస్యత్మక గ్రామాల పై ప్రత్యేక దృష్టి సారించి కమీషనరేట్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు.పార్లమెంట్ ఎన్నికల లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా పారదర్శకంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీపీ తెలిపారు. జిల్లాలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్ట్ దగ్గర, జిల్లా పరిధిలో ఆకస్మికంగా పకడ్బందీగా నాఖబందీ, వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని సీపీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు ,అసిస్టెంట్ కమాండెంట్ పరమానంద్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, లింగ మూర్తి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# వివేక్ కుటుంబాన్ని తరిమికొట్టాలి

**బిజెపితోనే పెద్దపల్లి అభివృద్ధి**
**బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస**



గోదావరిఖని, మార్చి 22 (ప్రజా జ్యోతి) : స్థానికేతరుడైన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద పెద్దపల్లి నియోజకవర్గం నుంచి తరిమికొట్టాలని బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ పిలుపునిచ్చారు శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1962 నుంచి ఇప్పటివరకు పెద్దపెల్లి ఎంపీగా గెలిచిన ఏ పార్టీ నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎంపీగా గెలిచిన కాకా ఆయన కుమారుడు వివేకానంద ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలతో అధికారంలో ఉన్న వారు ఇద్దరు అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, ప్రజలు ఇచ్చిన అధికారంతో ఇతర ప్రాంతాలలో పెట్టుబడులు పెట్టి అనేక ఫ్యాక్టరీలు ఏర్పాటు చేసుకొని కోట్లాది రూపాయలు ఆర్జించారని ఆక్షేపించారు. ఈ ప్రాంతంలోని ఒక్క నిరుద్యోగి కి కూడా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించిన పాపాన పోలేదన్నారు. కాకా కుటుంబం వల్లనే ఈ ప్రాంతం రాజకీయ, సామాజికంగా దోపిడీకి గురైందని విమర్శించారు. కార్పొరేట్ భావజాలం ఉన్న వివేక్ ఇప్పుడు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తన కుమారుడిని రంగంలోకి దించారన్నారు. దేశం కోసం, ధర్మం కోసం అహర్నిశలు పనిచేస్తున్న ప్రధాని మోడీ తోనే ప్రాంతం అభివృద్ధి సాధ్యమని, త్వరలో జరగనున్న ఎంపీ ఎన్నికలలో తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గోమాస కోరారు. విలేకరుల ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ నగునూరి వెంకటేశం, జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి, పార్టీ ,దాని అనుబంధ సంఘాల నాయకులు బల్మూరి వనిత అమరేందర్రావు, కందుల సంధ్యారాణి, పెద్దపల్లి రవీందర్, సోమరపు లావణ్య, గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ,జక్కుల నరహరి, పర్వతాలు ,కోమల్ల మహేష్, పురుషోత్తం, మిట్టపల్లి సతీష్, నవీన్ గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నూతన మినీ బస్టాండ్, వైకుంఠ రథంన్నీ ప్రారంభించిన కోరుట్ల ఎమ్మెల్యే



మల్లాపూర్ మార్చి 22 ప్రజా జ్యోతి : తండ్రి,సోదరుడు మరణానంతరం వారి జ్ఞాపకార్థం మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో వైకుంఠ రథాన్ని,నడికూడ గ్రామంలో మినీ బస్టాండ్ ని సిరిపూర్ పిఏ సిఎస్ చైర్మన్ బద్దం అంజిరెడ్డి నిర్మించారు. పిఏసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి తండ్రి బద్దం తుక్క రెడ్డి,సోదరుడు అనిల్ రెడ్డి జ్ఞాపకార్థం నూతనంగా నిర్మించిన మినీ బస్టాండ్,వైకుంఠ రథాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ తండ్రి,సోదరుడి జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ కాటిపల్లి సరోజన-ఆది రెడ్డి, సిర్పూర్ ఎంపిటిసి ఏనుగు రాంరెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.